# నిత్యపూజకోన దెబ్బతిన్న రహదారి పునరుద్ధరణ

సిద్ధవటం నవంబర్ 9 ప్రభాతవార్త



లంకమల అవయారణ్యంలో వెలసిన శ్రీ నిత్య పూజేశ్వర కోన రహదారి ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రహదారిని మరమ్మత్తులు చేయించామని ఇన్చార్జి ఈవో శ్రీధర్ తెలిపారు మండలంలోని వంతాటిపల్లి గ్రామం లంకమల అభయారణ్యంలో వెలసిన శ్రీ నిత్య పూజేశ్వర కోనకు వెళ్లే రహదారి వర్షాల కారణంగా మూతికోన వద్ద దెబ్బతిన్న రహదారిని గుర్తించి భక్తులకు రాకపోకలకు అసౌకర్యం కలగకుండా రహదారిని పునరుద్ధించామని ఇన్చార్జి ఎండోమెంట్ ఈవో శ్రీధర్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తిక మూడవ సోమవారం నిత్య పూజేశ్వర కోనలో ఉదయం 9 గంటల నుండి శివపార్వతుల కళ్యాణం వైభవంగా జరుగుతుందని ప్రతి ఒక్కరూ స్వామివారి కల్యాణంలో పాల్గొన తీర్థప్రసాదాలు స్వీకరించాలని దెబ్బతిన్న రహదారిని గుర్తించి భక్తులకు మెరుగైన వసతులు ఏర్పాటు చేసి వాహనాల రాకపోకులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేశామని తెలిపారు ఆలయ చైర్మన్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ దర్శనానికి వచ్చే భక్తులకు వాహనాల రాకపోకులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రహదారి పనులు చేపట్టి మెరుగైన వసతులు ఏర్పాటు చేశామని పంచలింగాల గుడి వద్ద ఉన్న త్రాగునీటి గుండాలలో అపరిశుభ్రత తొలగింపు చేపట్టి బ్లీచింగ్ పిచికారి చేయించామన్నారు దెబ్బతిన్న రహదారి పనులకు సహకరించిన సంబంధిత శాఖల అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్యం శర్మ, సిబ్బంది, చంద్ర పాల్గొన్నారు.


ప్రభాత

# కడప-అన్నమయ్య



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త



సోమవారం 10 నవంబర్ 2025


# శిల్పారామంలో అలరించిన నృత్యాలు..

కడప కార్పొరేషన్ నవంబర్ 9 ప్రభాతవార్త:

కడప శిల్పారామంలో ఆదివారం సాంస్కృతి కళావేదిక పైన మిస్సా వారి సహకారంతో కడప నగరానికి చెందిన సర్వేశ్వర డాన్స్ అకాడమీ బృందంచే పల్లె జానపదాలు, శాస్త్రీయ నృత్యాలు, సినీ నృత్యాలుతో ప్రేక్షకులను అల్లరించినాయి. వరాలు నవరాలు, చికిరి చికిరి, జారిందమ్మ జారిందామా పాటలతో ప్రేక్షకులను అల్లరించినాయి.



# శివ కేశవ హృదయం పుష్పగిరి

## ఒకే రాతిపై శివ పార్వతి కుటుంబం విహారం వెలుగులోకి... అత్తిరాలలో 4వ శతాబ్దం నాటి శివలింగం



దక్షిణ కాశి పుష్పగిరి ఆలయం

రాజంపేట, నవంబర్ 9 ప్రభాతవార్త

ఆలయాలకు పుట్టినిల్లు కడప గడప... శిల్ప కళా వైభవానికి పుష్పగిరి ఆలయం ప్రసిద్ధి.. ఎవరికీ తెలియని అరుదైన శివలింగం అత్తిరాలలో.. పుష్పగిరి శివ కేశవ హృదయం అని ప్రముఖ రచయిత తవ్వా ఓబుల్ రెడ్డి అభివర్ణించారు. తాజాగా ఒకేపలకపై....శివపార్వతీ కుటుంబ విహారం.. చేసే అరుదైన శిల్పంవల్లూరు మండలంలోని అత్యంత ప్రసిద్ధి చెందిన దక్షిణ కాశీ,పంచనదీ క్షేత్రం పుష్పగిరి శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ గోడలోని ఒకే రాతి శిలపై పార్వతీపరమేశ్వరుడు కుటుంబంతో కలసి విహరిస్తున్నట్లు ఉన్న కుడ్య శిల్పం అద్భుత మైందని ఆదివారం రచయిత,చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ అన్నారు. ఒకే గోడ పలకపై ముందు విఘ్నేశ్వరుడు మూషిక(ఎలుక) వాహనంపైకూర్చున్నట్లు, మూడు చేతులను శిల్పిచెక్కారు. కుడి వైపు చేతిలో అంకుశ (ఏనుగు మునికోల), ఎడమ వైపు చేతిలో పాశం, క్రింద చెయ్యి అస్పష్టంగా కనిపిస్తోందని తెలిపారు. వినాయకుని తలకు కిర్నీట, తొండం కుడి వైపుకు తిరిగి ఉందని ఎడమకాలు పొట్టిగా స్పష్టంగా కనిపిస్తోందని చెప్పారు. సుబ్రహ్మణ్యంస్వామి సికి లేదా కలాపి(నెమలి) పై కూర్చుని ఎద భాగాన్ని, తలను ఎడమవైపుకు వచ్చినట్లు కుడి చేతిలో శ్శూల(మనలోని దుర్గుణాలను అసూయ శక్తులను నాశనం చేసే సాధనం), ఎడమ చేతిలో వేల్ (శక్తి ఆయ్నుధ.. దీన్ని పూజిస్తే సర్ప దోషాలు తొలగుతాయి), తలకు కిరీటం ధరించినట్లు చాలా అందంగా, ప్రస్ఫుటంగా ఆనాటి శిల్పులు చిత్రీకరించారని వివరించారు. ఈ విహారయాత్రలో అన్న విఘ్నేశ్వరుడు,తమ్ముడు సుబ్రమణ్యస్వామి ముందు వెళ్తూ ఉంటే వెనకాల పార్వతీ పరమేశ్వరులు నంది వాహనంపై తమ మంది మార్బలంతో వస్తున్నట్లుగా ఆద్యంతం అబ్బురపరిచే విధంగా చెక్కటం ఆనాటి శిల్పుల పనితనానికిమచ్చుతునక ఇదన్నారు. మకర తోరణం ,మధ్యలో వృత్తాకారంలో నంది వాహనంపై శివుడు తన ఎడమ చేతిని ఎడమ తొడపై ఉంచి, కుడి వైపు క్రింది చెయ్యి అభయమిస్తున్నట్లు, కుడి వైపుపైచేయిలోత్రిశూలం,ఎడమ పైచేయిలో ఢమరుకం ఉండగా, పార్వతీదేవి చాలా అందంగాఆసీనులైనట్లు, శివపార్వతుల ముఖాలుకాల వైపరీత్యాలకు ఛిద్రమైనట్లుకనిపిస్తోందని తెలిపారు. మకరాలపై కుడి, ఎడమల వైపు గంధర్వులు వస్తున్నట్లు ఉందని చెప్పారు. శివపార్వతుల చుట్టూ ఒక ప్రభ ఉందని వివరించారు. ప్రభలో అష్టదిక్పాలకులను చాలా ఆకర్షణీయంగా మల్చారన్నారు. ప్రభకు ఎడమ వైపు క్రింద మొదటగా ఇంద్రుడు (తూర్పు దిక్కు) ఐరావతంపై ఉన్నట్లు, తరువాత అగ్ని దేవుడు ( ఆగ్నేయం) తగరు లేక వరాహం పై, ఆపైన యమధర్మరాజు (దక్షిణదిక్కు) మహిషం(పశువు)పై, నిరృతి (నైరుతి) సాధారణంగా గుర్రంపై కానీ ఈ శిల్పంలో మనిషిపై కూర్చున్నట్లు చిత్రీకరించారని తెలిపారు. ఎడమవైపు క్రింది భాగాన మొదటగా ఈశ్వరుడు లేదా ఈశానుడు (ఈశాన్యం) నందిపై, తరువాత కుబేరుడు(ఉత్తరం)బైపోతు(ముంగిస) పై, ఆపైన వాయు దేవుడు (వాయువ్యం) జింకపై, అటుపైన వరుణ దేవుడు (పశ్చిమం) మకరం లేదా మొసలి పై కూర్చొని విహరిస్తున్నట్లు ఆనాటి శిల్పులు రసరమ్యంగా చెక్కారని రచయిత వెల్లడించారు. ఇకపోతే రాష్ట్రంలోని రెండో పరశురామ ఆలయంగా అతి ప్రాచీనమైన అత్తిరాల పుణ్యక్షేత్రంలో పరశురామ ఆలయ ప్రాంగణంలో అతి పురాతనమైన నాలుగో శతాబ్దం నాటి శివలింగం ఉందంటే ఎవరికి తెలియదు. కీర్తి సురేష్ స్వామి ఆలయ నిర్మాణం కంటే ముందునాటి ఈ శివలింగం అని చరిత్రకారులు చెబుతున్నారు. ఈ శివలింగం అంతర్భాగంలో శ్రీ చక్రం కూడా ఉందని ఇటీవల కర్ణాటక నుంచి వచ్చిన భక్తులు తెలియజేశారు. ఈ అత్తిరాల పుణ్యక్షేత్రాన్ని కాపాడుతున్నది ఈ శివలింగమేనని, శివలింగం పై ఉన్న గీతలు చరిత్రకారులకు మాత్రమే తెలుస్తుందని చెబుతున్నారు. చెయ్యేరు నది ఒడ్డున 101 శివాలయాలు ఉండేవని ప్రతీతి. పెన్నా నది ఒడ్డున సైతం లెక్కలేని శివాలయాలు ఉన్నాయి అని చరిత్ర చెబుతోంది. సిద్ధవటం శివాలయానికి కూడా ఎంతో చారిత్రక నేపథ్యం ఉంది.



పుష్పగిరి ఆలయ రాజగోపురం



పార్వతీపరమేశ్వరుడు కుటుంబంతో కలసి విహరిస్తున్నట్లు ఉన్న కుడ్య శిల్పం



అత్తిరాల పరశురామ ఆలయ ప్రాంగణంలో 4వ శతాబ్దం నాటి అరుదైన శివలింగం



పుష్పగిరి ఆలయంలో కీర్తిముఖ శిల్పవిన్యాసం

# సీఎం పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా అధికారులు

చిన్నమండెం నవంబర్ 09 ప్రబాతవార్త:

మండలంలో గత నెల 29వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన తుపాన్ కారణంగా నిలిచి పోయింది. మళ్లీ ఈ నెల 12 వ తేదీన సి యం పర్యటన షెడ్యూల్ రావడంతో ఆదివారం జిల్లా ఉన్నతాధికారుల మండలంలో పర్యటించారు. పర్యటనను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం మొత్తం పెద్ద ఎత్తున ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లలో నిమగ్నమయ్యారని చెప్పుకోవచ్చు. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, ఎస్పి ధీరజ్ .జాయింట్ కలెక్టర్ ఆదర్శన్ రాజేందర్,సబ్ కలెక్టర్లు. ఆర్డీవో శ్రీనివాసులు, రాయచోటి తహసిల్దార్ నసింహ కుమార్, చిన్నమండెం తాసిల్దార్ నరసింహులు, పర్యటన ప్రాంతాలను పరిశీలించారు. ఇందులో మండల కేంద్రానికి దగ్గరలో కడప బెంగళూరు జాతీయ రహదారి ఆనుకొని దేవపట్ల రోడ్డు క్రాస్ వద్ద ఉన్న సెరికల్చర్ కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి దిగే హెలిపాడ్‌ను గుర్తించారు. అలాగే మండల కేంద్రంలోని హెచ్‌పి పెట్రోల్ బంక్ వెనకాల ఉన్న ప్రభుత్వం నిర్మించిన ఇంటి నిర్మాణాలలో పేదలందరికీ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో భాగంగా హేమలత మరియు ముంతాజ్ బేగంలకు నూతనంగా నిర్మించిన ఇంటి తాళాలను సీఎం చేతుల మీదుగా ఇస్తారు. అనంతరం దేవగుడిపల్లి బాపూజీ నగర్ కాలనీ మధ్యలో కడప బెంగళూరు జాతీయ రహదారి అనుకుని ఉన్న ప్రదేశంలో బహిరంగ సభకు ఏర్పాట్లను పరిశీలించారు. పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.





# అలరించిన రాష్ట్రస్థాయి మ్యాజిక్ ఫెస్టివల్

## ఆరు రాష్ట్రాల నుంచి ఇంద్రజాలికుల రాక



చేపను సృష్టించిన ఇంద్రజాలికుడు



మ్యాజిక్ స్టార్ బోస్ అవార్డు అందుకున్న యూపీ రాయుడు

రాజంపేట, నవంబర్ 9 ప్రభాతవార్త

ఆంధ్ర ప్రదేశ్ మ్యాజిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 41వ మ్యాజిక్ ఫెస్టివల్ రాజంపేటలో నిర్వహించిన మాయాలోకం జనాన్ని ఆద్యంతం ఆకట్టుకుంది. ఆదివారం జెవిఆర్, యుపి రాయుడు ఆధ్వర్యంలో వజ్రం ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. జూనియర్, సీనియర్ విభాగంలో దాదాపు 148 మంది మెజిషియన్స్ పాల్గొన్నారు. మహారాష్ట్ర, ఒరిస్సా, కర్ణాటక రాష్ట్రాల నుండి కూడా ఇంద్రజాలకులు హాజరు అయ్యారు. జూనియర్ పోటీలలో మొదటి స్థానం మాస్టర్ సుభాని, రెండవ స్థానం మహమ్మద్ ఇబ్రహీం, మూడవ స్థానం లతీస్వర్ గెలుపొందారు. సీనియర్ విభాగంలో మొదటి స్థానం సురేష్, రెండవ స్థానం శంకర్, మూడవ స్థానంలో బాచి నిలిచారు.మాయాలోకం 2 పేరుతో ఉమ్మడి కడప జిల్లా ఇంద్రజాల అధ్యక్షుడు కె. విజయ భాస్కర్ రెడ్డి, కార్యదర్శి డి. సుజన కుమార్ ,కోశాధికారి నంద కిషోర్ కార్యనిర్వహణలో హాజరైన వారికి చెర్రీస్ స్కూల్ యాజమాన్యం అతిథులకు అల్పాహార అందించారు. అలాగే ఫ్యూచర్ మైండ్స్ స్కూల్, శ్రీ సాయి విద్యాలయ స్కూల్ వారు ఆర్థిక సహాయ సహకారాలు అందించారు వారికి కార్యనిర్వాహకులు దుస్సలువాతో సత్కరించారు. ముఖ్య అతిథులుగా ప్రముఖ కళాకారులు ఎస్. కృష్ణ కుమార్, డాక్టర్ బాలరాజు పాల్గొన్నారు. సాయంత్రం ఆరు గంటల నుంచి ఎనిమిది గంటల వరకు జరిగిన గాలా షో లో అశేషంగా ప్రజలు పాల్గొని వివిధ ఇంద్రజాల ప్రదర్శకులు చేసిన మ్యాజిక్ ఎంతగానో ఆకట్టుకుంది. ఇంద్రజాలం రంగంలో ప్రతిష్టాత్మక మ్యాజిక్ స్టార్ బోస్ అవార్డు అందుకున్న రాజంపేట చెందిన ప్రముఖ ఇంద్రజాలికుడు యు పి రాయుడును. ఈ కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు.

# క్షత్రియుల అభ్యున్నతే లక్ష్యం కావాలి

### కార్తీక వనభోజనానికి వేలాదిగా తరలి వచ్చిన క్షత్రియులు

### శివోహం ...చెయ్యురు నది పరివాహం

### శాస్త్రోక్తంగా చండీ హోమం



చండి హోమంలో పాల్గొన్న క్షత్రియ సంఘం నాయకులు

రాజంపేట, నవంబర్ 9 ప్రభాతవార్త

చెయ్యురు నది పరివాహం క్షత్రియులతో పోటెత్తింది. పవిత్ర కార్తీక మాసాన క్షత్రియ వనభోజనం అదరహో అనిపించింది. క్షత్రియులు ఉన్న గ్రామాలకు గ్రామాలే తరలి వచ్చాయి. చెయ్యురు నది పరివాహకం శివనామస్మరణతో మార్మోగింది. చండీ హోమం శాస్త్రోక్తంగా జరిగింది. భక్తిశ్రద్ధలతో చండీ హోమం, అభిషేకాలలో క్షత్రియులు పాల్గొన్నారు. ఆదివారం చెయ్యురు పరివాహక గ్రామమైన మండలంలోని పులపత్తూరులో నది ఒడ్డున రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు, రాజంపేట అసెంబ్లీ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు పిలుపుమేరకు క్షత్రియ వనభోజన కార్యక్రమానికి వేలాదిగా క్షత్రియులు తరలివచ్చారు. క్షత్రియ ముఖ్య నాయకులుఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు. క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ కనకరాజు సూరి. ఏపీడబ్ల్యూ ఓసీ చైర్మన్ గొట్టిముక్కల రఘురామరాజు. బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ప్రెసిడెంట్ నిషిదా రాజు. పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ కోఆర్డినేటర్ బి శ్రీనివాసరాజు. క్షత్రియ వెల్ఫేర్ నెంబర్ వెంకటేశ్వరరాజు. రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు. జనసేన జిల్లా నాయకులు ఎల్లటూరు శ్రీనివాసరాజు. క్షత్రియ సంఘం నాయకులు శరత్ రాజు, డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు తరలివచ్చి ప్రసంగించారు. అందరి మాట ఒకే మాట. క్షత్రియుల అభ్యున్నతే ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు.రాజులు రాజకీయంలోనూ, రాజసంలోనూ ముందుండాలనీ కోరారు. ఇంత పెద్ద కుటుంబాన్ని ప్రతి క్షత్రియుడూ సద్వినియోపరుచుకోవాలని,ఒకరి కష్టంలో ఒకరు పాలుపం చుకోవాలని, పార్టీలతో పని లేకుండా క్షత్రియ కుటుంబ సభ్యులందరూ క్షత్రియుల అభ్యున్నతికి కృషి చే యాలని ముక్తకంఠంతో పిలుపునిచ్చారు.క్షత్రియ ఆత్మీయ సమావేశానికి వేదికగా పులపుత్తూరు మారింది. అపూర్వ ఆతిథ్యం అందించిన నిర్వాహకులు. మన క్షత్రియ మన కుటుంబం అనేలా కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో చేజర్ల సుబ్రహ్మణ్యం రాజు, రాజశేఖర్ రాజు, శివరామరాజు, వినోద్ రాజు, వెంకటేశ్వరరాజు, రవిరాజు, మహేశ్వర్ రాజు, చక్రధర్ రాజు, రమణ రాజు, క్షత్రియ సోదర సోదరీమ ణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



క్షత్రియ వనభోజనంలో మాట్లాడుతున్న జగన్మోహన్ రాజు



మాట్లాడుతున్న ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామ



క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ కనకరాజు సూరి

# రైతు నేస్తాలు

రాజుపాలెం, నవంబర్ 09, ప్రభాతవార్త:



వ్యవసాయమే జీవనాధారంగా సాగించే రైతు సాగుచేసిన పంటలకు చీడపీడలు విపరీతమైన నష్టం కలిగిస్తుంటే వాటిని నివారించుకొనుటకు పంటను కాపాడుకొనుటకు వ్యయ ప్రయాసలు పడుతున్న సమయంలో మేము సైతం అంటూ రైతు నేస్తాలుగా పిలవబడే పక్షులు, తూనీకలు, మిత్ర కీటకాలు రైతుకు సహాయపడుతూ ప్రకృతి సమతుల్యతను గావిస్తూ చీడపీడల నుండి పంటలు కాపాడుతూ రైతుకు తన వంతు సహాయ సహకారాలు పరోక్షంగా అందిస్తూ రైతు నేస్తాలుగా పేరుగాంచాయి. ఈ ఏడాది అధిక వర్షాలతో సాగు చేసిన పంటలకు చీడపీడలు అధికమై కష్ట నష్టాలు కలిగిస్తుంటే పక్షులు, కొంగలు, తూనీకలు అధికంగా ఉన్న చీడపీడలను వెతికి వాటి కడుపు నింపుకుంటూ పరోక్షంగా రైతుకు లాభం కలిగిస్తున్నాయి. ఈ పక్షులు రైతులు ఏదో కూలి ఇచ్చి పురుగులను, కీటకాలను ఏరివేయమన్నట్టు మొక్కల అడుగుభాగాన దాక్కున్న, పంట మొదల్లో భూమిలో దాక్కున్న వెతికి వెతికి వాటిని నిర్మూలిస్తూ వాటి కడుపునింపుకుంటూ పంటలను రక్షిస్తున్నాయంటంలో అతిశయోక్తి కాదు. ఈ పక్షులు పంటలు సాగు చేసినప్పుడు ఇలాగ రైతుకు చేదోడు వాదోడుగా ఉండడంతో పాటు, దుక్కులు దున్న సమయంలో సేద్యం చేసే సమయాలలో భూమి లోపల నిద్రావస్థలో ఉన్న లార్వా యొక్క ప్యూపాలను బయటపడిన వాటిని ఏరుకొని తినడంతో అప్పుడు కూడా తన వంతు రైతుకు సహాయం అందిస్తాయి. పలు రకాల పంటల్లో దోమ పోటు అధికంగా ఉంటూ రకరకాల బ్యాక్టీరియా వైరస్ తెగుళ్లను కలిగించే చిన్నపాటి దోమలను తూనీకలు, సాలె పురుగులు కూడా వాటి ఆహార అన్వేషణలో భాగంగా పైర్లకు నష్టం కలిగించే దోమలను నివారిస్తూ రైతుకు మేలు చేయడం ప్రకృతి వరంగా చెప్పవచ్చు. ఆధునిక వ్యవసాయంలో కూడా చీడపీడల నివారణకు పలు రకాల సస్యరక్షణ పద్ధతులు అవలంబిస్తున్న పంటలను కాపాడుకొనుటకు రైతు కష్ట సాధ్యమవుతున్న తరుణంలో పూర్వకాలం నుండి రైతులకు చేదోడు వాదోడుగా ఉన్న రైతు నేస్తాలుగా పిలవబడే పక్షులు, తూనీకలు, సాలెపురుగులు నేటి కూడా మేము సైతం రైతుకు ప్రత్యక్షంగా కాకపోయినా పరోక్షంగా అయినా సహాయపడుతూ ఉంటామంటూ చీడపీడల నుండి పంటలను కాపాడుతూ వాటి కడుపు నింపుకొంటూ రైతుకు సహాయపడుతూనే ఉన్నాయి.

# మితిమీరిన అవినీతి

కాశినాయన నవంబర్ 09 ప్రభాతవార్త :

అక్కడ ఖద్దర్ చొక్కాలకు, పచ్చ నోట్లకే విలువ. ఇది పోరుమామిళ్ళ కాశినాయన మండలాల తీరు. మాసిన చొక్కాలకు, బక్క చిక్కి నరైతులకు పడిగాపులే అనుకొంటున్నారు ప్రజలు , ఇది ఏమి అని అడిగితే కర్రు కాల్చి వాతలు పెట్టి ఆయింట్మెంట్ రాసిన విధంగా సమాధానం చెప్తారు అని ప్రజలు అనుకొంటున్నారు. ప్రతి చిన్న విషయానికి చేయి చాచే ప్రభుత్వ ఉద్యోగులకు.. రైతుల కష్టం తెలియాలంటే బురదలో ..సేద్యం..చేస్తే ఆ కష్టం ఏ పాటిగా ఉంటుందో వారికి తెలుస్తుంది. అధికారులు లక్షలాది రూపాయలు లంచంగా తీసుకున్న ప్రజల పని చేయకపోగా వారిని ప్రతినిత్యం కార్యాల యాల చుట్టూ తిప్పుకుంటూ ఉంటారు. ఎందుకంటే వారిని విసుగు వచ్చే విధంగా తిప్పుకుంటూ ఉంటే ఈ అవినీతి అధికారులకు అది ఓ సరదా! తిరిగి మళ్లీ ఎంతోకొంత ఇస్తారు కదా? అనే ఆశ ఈ అవినీతి అధికారులది. ఈ ప్రాంతంలో భూ సమస్యలు అధికంగా ఉంటాయి. దీన్ని ఆసరాగా తీసుకున్న అధికారులు దందాలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారం ఎటువైపు ఉంటే అటువైపు తానా అంటే తందానా అంటూ న్యాయాన్ని గాలికి వదిలి అన్యాయాన్ని అందలమెక్కిస్తున్నారు. అదే ఏ రాజకీయ నాయకుడో, ఖద్దరు సొక్కాల వారు వస్తే క్షణాల్లో అధికారుల దర్శనం దొరుకుతుంది. కేవలం డబ్బు యావతో ఒకరి భూములు ఒకరికి రికార్డులలో ఎక్కిస్తూ ఒకరు సాగులో ఉంటే మరొకరికి సాగు రాస్తూ.. అందినకాడికి దోచుకుంటున్న అధికారులపై విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు గుసగుసలాడుతున్నారు. ఈ అధికారులలో ఎప్పుడు మార్పు వస్తుందో పేదవాడి బతుకులు ఎప్పుడు మారతాయో ఆ కాలానికే వదిలి వేద్దాం.

# వైసిపి పాలనలో కమ్మలకు చీకటి రోజులు

**సిద్ధవటం నవంబర్ 9 ప్రభాతవార్త**

వైకాపా పాలనలో కమ్మ సామాజిక వర్గంచీకటి రోజులు గడిపామని రాష్ట్రం లో, దేశంలో బలమైన సామాజిక వర్గమైన కమ్మ జాతిపై దాడి చేశారని కమ్మ సామాజిక జిల్లా అధ్యక్షులు పల్లెనేని నాగేశ్వరరావు తెలిపారు. మండల కేంద్ర మైన సిద్ధవటంలోని బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారం కమ్మ సామాజిక, కార్తిక వన భోజనాల కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సం దర్భంగా జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉమ్మడి కడప జిల్లాలో ఉన్న కమ్మ జాతి నేతలు మన ఐక్యత కోసం కలిసికట్టుగా పనిచేయాలని కార్తిక వనభోజనాల్లో ఊహించని రీతిలో హాజరు కావడం మన ఐక్యతకు చాటి చెప్పిందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కమ్మ సామాజిక వర్గ నేతలే రాష్ట్ర ముఖ్యమంత్రిగా పరిపాలన చేశారని అన్ని విభాగాల్లో మన సా మాజిక వర్గ నేతలు ఉన్నతమైన స్థాయిలో ఉన్నారని మాజీ ముఖ్యమంత్రి కీర్తి శేషులు నందమూరి తారక రామారావు కమ్మ జాతి నుండి ఒక విప్లవంగా వచ్చి తెలుగుజాతి గర్వపడే విధంగా పార్టీ పెట్టి ప్రతి హృదయాల్లో చిరస్థాయిగా మ న కమ్మ బిడ్డ నిలిచిపోయాడని అలాంటి జాతిపై ఒక పత్రిక విషం కక్కుతూ పిచ్చి రాతలు రాస్తుందని 2019, నుండి 2024 వరకు ఒక చంద్రబాబు నా యుడు పైన కాకుండా కమ్మ సామాజిక వర్గంపై ఒక పైశాచికమైన భౌతిక దా డులు చేశారని కమ్మ జాతి వర్గానికి చెందిన మీడియా, పత్రికా రంగాలపై దౌర్జ



న్యాలు చేశారని అమరావతి నిర్మాణంలో భాగస్వాములైన కమ్మ జాతి రైతుల ఆడబిడ్డలపై కేసులు బనాయించి ఇబ్బంది పెట్టారని మన జాతిపై కక్ష కట్టిన అలాంటి వారిని తగిన గుణపాఠం చెప్పాలని తెలిపారు సిద్ధవటం సింగిల్ విం డో అధ్యక్షులు దారపునేని దశరథ నాయుడు మాట్లాడుతూ కమ్మ సామాజిక వర్గం ఉమ్మడి కడప జిల్లాలో బలమైన శక్తిగా ఉందని గతంలో మన జాతిపై దాడులు చేసిన పార్టీని భూస్థాపితం చేసి మన సామాజిక వర్గ నేతలు ఐక్యత కోసం కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ సామాజిక వర్గ నేత లు, రాయలసీమ ఉమ్మడి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## కుక్కలతో భయం భయం



**కలసపాడు, నవంబర్ 9 ప్రభాతవార్త:**

మండలంలోని టౌన్ లో కుక్కలతో బయటికి వెళ్లాలంటే భయంగా ఉందని మండల ప్రజలు పోతున్నారు. అలాగే వాహనాలకు ఎదురుగా వచ్చి ఇబ్బంది పెడుతూ వాహనదారులకు యాక్సిడెంట్లు అవుతున్నాయని అధికారులు పట్టిం చుకోని కుక్కలు పెడతావో లేకుండా చేయాలని ప్రజలకు గుసగుసలాడుతు న్నారు. అలాగే ఎక్కడ చూసినా కుక్కలు గొడవే అని ఇటీవల అయ్యప్ప స్వా ములు పూజకు వెళుతుంటే కుక్కలు వాహనానికి అడ్డంగా నిలవడంతో వాటిని తప్పించబోయే సరికి కరణం జరిగింది భయంగా ఉందని ప్రతి ఒక్కరు గుసగు సలాడుతున్నారు. అధికారులు పట్టించుకోని కుక్కలు బెడద లేకుండా చూడాలని కోరుతున్నారు.

## పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఎస్పి



**దువ్వూరు, నవంబర్ 9, ప్రభాతవార్త:**

దువ్వూరు పోలీస్ స్టేషన్ ను మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ ఆదివారం నాడు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో ఉన్న రికార్డులను పరిశీలించారు. కేసుల పురోగతి, ఏ మేరకు నేరాలు జరుగుతున్నాయి, తగ్గా యా లేదా తదితర వాటిని పరిశీలించారు. అనంతరం రికార్డులను పరిశీలిం చిన తర్వాత కేసులకు సంబంధించిన రికార్డులను సక్రమంగా ఉంచుకోవాలని ఆదేశించారు. అలాగే స్టేషన్ పరిసరాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ శివశంకర్, ఎస్ఐ వినోద్ కుమార్, ట్రైనింగ్ ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## కోటి సంతకాల సేకరణ



**కలసపాడు, నవంబర్ 9 ప్రభాతవార్త:**

లింగారెడ్డిపల్లి పంచాయతీ నందు ప్రస్తుత కూటమి ప్రభుత్వం కొత్త మె డికల్ కాలేజీలను ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఆదివారం ఆదివారం ఎమ్మెల్సీ డి.సి. గోవిం దరెడ్డి, ఎమ్మెల్యే సుధల సూచనల మేరకు మండల అధ్యక్షులు సగిలి సుదర్శన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు చి త్త రాజశేఖర్ రెడ్డి, ఉప మండల అధ్యక్షుడు అన్నారెడ్డి విజయభాస్కర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, బద్వేల్ నియోజకవర్గం సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్ మెం బెర్ బద్రినాథ్, పంచాయతీ నాయకులు, గ్రామ పంచాయతీ సీనియర్ నాయ కులు కేవీ రంగారెడ్డి, మాజీ సర్పంచ్ కేజీ రంగారెడ్డి, ఓబులరెడ్డి, నెమలిరెడ్డి, ఓబులరెడ్డి బాలగౌరయ్య, బాలశేషం రంగారెడ్డి, (రామగుండం) ఎస్.రత్నాకర్, ఎస్.సాలయ్య, యూత్ మహిళలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ పనులు పూర్తి చేయాలి

**పోరుమామిళ్ల రూరల్, నవంబర్ 9 ప్రభాతవార్త:**



పోరుమామిళ్ల మండలం రంగస ముద్రం పంచాయతీలోని అంబేద్కర్ భవనం దగ్గర ముస్తఫా సూపర్ మా ర్కెట్ పక్కన రోడ్డు వెడల్పు కార ణంగా డ్రైనేజీ పనులు చేస్తూ కాలువ తీసి పట్టించుకోని కాంట్రాక్టులు. అ లాగే ఈ కాలువ తీయడం ద్వారా కా లువ లోపల పగిలిపోవడంతో వాటర్ లీకేజ్‌తో కాలువ మొత్తం నీటిమయ మైంది. ఈ విధంగా పది రోజుల నుంచి కాంట్రాక్టర్ పట్టించుకోకుండా ఈ విధంగా మిద్దెలు కూడా కూలిపోయే విధంగా ఉన్నాయి. ఇప్పటికైనా పట్టిం చుకోని తొందరగా పనిచేస్తే ఎటువంటి ప్రమాదం జరగకుండా ఉంటుందని ప్రజలు కోరుకుంటున్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటిన సీఐ, ఎస్సైలు

**జమ్మలమడుగు, నవంబరు 9, ప్రభాతవార్త:**



జమ్మలమడుగు పట్టణంలో ఉన్న అర్బన్ పోలీసు స్టేషన్ ప్రాంగణంలో సీఐ పి.నరేష్, ఎస్సై అభి రామకృష్ణలతో కలిసి రోటరీ క్లబ్ జ మ్మలమడుగు ఆధ్వర్యంలో మొక్కలను నాటి నట్లు ముద్దనూరు మండల వ్యవసాయాధికారి మరియు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ మారెడ్డి వెం కట కృష్ణారెడ్డి, సెక్రటరీ ఇ.సంజీవరాయుడులు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రోటరీ సంస్థ ఆధ్వర్యంలో మొక్కలను నాట డం చాలా సంతోషమన్నారు. భావి తరాల భవిష్యత్తుకు పర్యావరణాన్ని కాపా డుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పచ్చని చెట్లను నాటి ప్రకృతిని సంరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. వృక్షో రక్షిత రక్షత: అన్నారు. అంటే చెట్లను కాపాడితే అవి మనల్ని కాపాడుతాయన్నారు. సమా జంలో ప్రత ఒక్క పౌరుడు తన నిజ జీవితంలో ఏదో ఒక సందర్భాన్ని గుర్తు చేసుకొని మొక్కలను విరివిగా నాటాలని తెలిపారు. మంచి వర్షాలు సకాలంలో పడాలంటే చెట్లను విరివిగా నాటాలన్నారు. ఇందులో భాగంగానే పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న ప్రాంగణంలో మొక్కలను రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సభ్యుల సమక్షంలో మొక్కలు నాటినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అభిరా మకృష్ణ మాట్లాడుతూ ప్రతి పౌరుడు చెట్లను నాటి పర్యావరణంను కాపాడు కోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో చెట్లను నాటి వృక్ష సంపదను పెంచడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్ర మంలో రోటరీ పెద్దలు, సభ్యులు డా.ఎంఎల్ నారాయణరెడ్డి, ఎంసీ ఓబుల రెడ్డి, పార్థ సారథి, శ్రీనివాసులు, శ్రీధర్‌రెడ్డి, పోలీసు సిబ్బంది కృష్ణారెడ్డి తది తరులు పాల్గొన్నారు.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి

### - రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ చేస్తున్న జిల్లా పోలీసులు

**కడప క్రైం, నవంబరు 9, ప్రభాతవార్త:**

జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు జిల్లాలో నేర నియం త్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో రౌడీ షీటర్లకు, నేర చరిత్ర గలవారికి చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృ త్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూ చించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్ట ప్రకా రం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చ రించారు.

## ఉల్లి పంట వేశారు...వదిలేశారు



**దువ్వూరు, నవంబర్ 09, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని మూడిళ్లపల్లె, దువ్వూరు, చిన్న సింగన పల్లె, రామా పురం, గొల్లపల్లె తదితర గ్రామాల్లో ఇళ్లలోకి వాడే పెద్ద బళ్ళారి ఉల్లి పంటను వేశారు. వేసి ప్రస్తుతం దానిని పొలాల పైనే రైతులు వదిలేస్తున్నారు. ఇటీవల సుమారు 20రోజుల పాటు వర్షాలు రావడంతో రైతులు సాగుచేసిన ఉల్లి పంట ను పొలాల నుండి తీయలేకపోయారు. అలాగే ధర కూడా లేకపోవడంతో గిట్టుబాటు కావడం లేదు. గత నాలుగు రోజుల నుండి వర్షాలు తగ్గిపోవడంతో పెద్ద బళ్లారి రకం ఉల్లి పంటను తీసేందుకు రైతులు ప్రయత్నించారు. అయితే పంట తీసే సమయంలో ఉల్లిగడ్డలు అన్ని కుళ్ళిపోయి ఉండడం అలాగే వాసన రావడంతో వాటిని పొలాలపైనే వదిలేశారు. దీంతో గ్రామాల్లోని ప్రజలు కొద్ది మేరా బాగా ఉన్న ఉల్లిగడ్డలను తెచ్చుకున్నారు. ఏది ఏమైనా ఎకరా కోరు లక్ష రూపాయలు ఖర్చు చేసి సాగు చేసిన ఉల్లి పంటను అలాగే పొలాల మీదనే వదిలేయడం బాధాకరం. ఉన్న పంటను తీస్తామంటే కూలీల ఖర్చు కూడా అధి కంగా ఉండటంతో వాటిని అలాగే వదిలేస్తున్నట్లు తెలిపారు. ఒక్కొక్క మహిళా కూలికి ప్రతిరోజు 350 రూపాయలు చెల్లించవలసి ఉంటుందని అందువల్ల గి ట్టుబాటు ధర లేకపోవడంతో పొలాల మీదనే వదిలేస్తున్నట్లు రైతులు వాపో తున్నారు. ప్రస్తుతం ఉల్లి రైతులకు హెక్టారుకు 50 వేల రూపాయలు ఇస్తా మని ప్రకటించాలని ఇంతవరకు వాటికి సంబంధించిన ఉత్తర్వులు ఉద్యానవన శాఖ అధికారులకు అందలేదు. వెంటనే ఉల్లి సాగు చేసిన రైతులకు హెక్టారుకు 50 వేల రూపాయలు ఇచ్చే విధంగా ఆ ఉత్తర్వులు కడప జిల్లాకు కూడా వర్తించే విధంగా చూడాలని రైతులు కోరుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు



**ఒంటిమిట్ట నవంబరు.09(ప్రభాత వార్త)**

మండల కేంద్రమైన ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి కళ్యాణ వేదిక పరి సర ప్రాంతంలో ఆదివారం రాత్రి రోడ్డు ప్రమాదం సంభవించింది. రాబడిన వివరాల్లోకి వెళ్తే సిద్ధవటం మండలం ఉప్పరపల్లెకు చెందిన మాడా. ఆం జనేయులు(50) సుమారుగా, అదేవిధంగా ఎస్‌కేఆర్ గ్రామానికి చెందిన శివ(30) సుమారుగా ఇరువురు అవసరం నిమిత్తమై ద్విచక్ర వాహనంలో ఒం టిమిట్టకు వచ్చి పనులు ముగించుకొని తమ గ్రామాలకు వెళ్తున్న నేపథ్యంలో సమీప శ్రీరామ కళ్యాణ వేదిక ప్రాంతానికి వచ్చేసరికి ఉన్నట్టుండి గుర్తుతె లియని వాహనం తమ వాహనంపైకి రావడంతో ఆ వాహనాన్ని తప్పిం చబోయి దురదృష్టవశాత్తు పక్కన పడిపోవడం జరిగింది. ఈ సంఘటనలో ఇ రువురికి గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న వెంటనే ఒంటిమిట్ట సబ్ ఇన్స్పెక్టర్ ప్రణయ్ రెడ్డి, సిబ్బంది శివ సంఘటన స్థలానికి చేరుకొని గాయాలై రక్తస్రావంతో రోడ్డు పక్కన పడి ఉన్న ఇరువురిని మెరుగైన చికిత్స నిమిత్తం 108 వాహనంలో కడప రిమ్స్‌కు తరలించడం జరిగింది. సమాచారం అం దిన 108 వాహన సిబ్బంది నాగబాబు, సుబ్బారెడ్డి, భాస్కర్ సంఘటన వద్ద కు చేరుకొని గాయాల పాలైన ఇరువురికి ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన చికిత్స నిమిత్తం కడప రిమ్స్‌కు తరలించారు. ప్రమాదంలో గాయాలపాలైన ఇరువురి బంధువులు సంఘటన వద్దకు చేరుకున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఎస్టీ యూ జిల్లా అధ్యక్షుడుగా సంగమేశ్వరెడ్డి

**వేంపల్లి నవంబర్ 09:(ప్రభాత వార్త )**

వేంపల్లి లో ఆదివారం నిర్వహించిన ఎస్టీ యూ ఏపీ 79 వ వార్షికో కౌన్సిల్ సమావేశం లో జిల్లా అధ్యక్షుడుగా నరెడ్డి సింగారెడ్డిను ఎన్ను కున్నారు.. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘునాథ్ రెడ్డి. అధ్యక్షుడు ఇలియాస్ ఇతర సీనియర్ నాయకులు ఆద్యరం లో సంఘమేశ్వరెడ్డి ను నూతనంగా జి ల్లా అధ్యక్షుడును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంగమేశ్వరెడ్డి మాట్లాడు తూ నా మీద నమ్మకం తో జిల్లా అధ్యక్ష పదివి ఇచ్చిన వారి నమ్మకాన్ని నిల బడుకుంటూ యూనియన్ కోసం తమవంతు కృషి చేస్తూ ఉపాధ్యాయులు సమస్యల ను పోరాడతానన్నారు.




## కొనసాగుతున్న ఫేస్ వాష్ అండ్ గో

**కడప క్రైం, నవంబరు 9, ప్రభాతవార్త:**

జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు రహదారులపై ప్రమా దాలు జరగకుండా ఫేస్ వాష్ అండ్ గో కార్యక్రమం చేపట్టారు. జిల్లాలోని రహదారులపై బ్లాక్ స్పాట్స్‌గుర్తించి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరి గింది. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పోలీసు అధికారులు తమ సిబ్బందితో అర్ధరాత్రి దాటాక లారీలు, బస్సులు, వ్యాన్లు, కార్లు, తదితర వాహనాల డ్రైవర్లకు నీళ్లతో ముఖం కడిగించి పంపుతున్నారు. లారీలు, కార్లు, వ్యాన్లు, బస్సులు ఇతర వాహనాలు నడిపే సమయంలో తమ కుటుంబ సభ్యుల గురించి ఆలోచించి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని డ్రైవర్లకు పోలీసు అధికారులు సూచించారు.

## కూటమిది ట్రబుల్ ఇంజన్ ప్రభుత్వం

**వేంపల్లి: నవంబర్ 09 (ప్రభాత వార్త):**



చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం డొక్కు ఇంజన్ ప్రభుత్వంగా, ట్రబుల్ ఇంజన్ ప్రభుత్వంగా తయారైందని రాజ్యసభ మా జీ సభ్యులు ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ఎద్దేవా చేశారు. ఆదివారం వేంపల్లిలో మీడియా సమావేశంలో తు లసి రెడ్డి మాట్లాడుతూ వైకాపా పాలనలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో కేంద్రం నుంచి 34,698 కోట్ల రూపాయలు గ్రాంట్ రూపంలో రాష్ట్రానికి రాగా ,కూటమి పా లనలో 2024-25 లో కేవలం 20వేల 135 కోట్ల రూపాయలు మాత్రమే గ్రాంట్ రూపంలో వచ్చిందన్నారు. అంతకు ముందు సంవత్సరం కంటే 14 వేల 563 కోట్ల రూపాయలు తగ్గిందని తులసి రెడ్డి అన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో తొలి ఆరు మాసాలలో కేంద్రం నుండి కేవలము 4014 కోట్ల రూపాయలు మాత్రమే గ్రాంట్ వచ్చిందన్నారు .అదే సమయంలో 2023 24 లో 21,270 కోట్ల రూపాయలు వచ్చిందన్నారు. డబుల్ ఇంజన్ వల్ల, అంటే కేంద్రంలో రాష్ట్రంలో ఒకే కూటమి అధికారంలో ఉంటే రాష్ట్రానికి ప్రయో జనం కలుగుతుందని నరేంద్ర మోడీ ,చంద్రబాబు పదేపదే చెబుతూ ఉంటారు .మరి ఇప్పుడు వారు ఏం సమాధానం చెబుతారని తులసి రెడ్డి ప్రశ్నించారు. చంద్రబాబు నేతృత్వంలో కూటమిపాలనలో రాష్ట్రంలో సంపద ఆవిరైపోతూ ఉందని,మాయమైపోతూ ఉందని తులసి రెడ్డి ధ్వజమెత్తారు. అప్పులు చేయ డంలో చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానికి ఆస్కార్ అవార్డు ఇ వ్వాలని తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కేంద్రం నుండి రాష్ట్రానికి ఎక్కువ గ్రాంటు తెప్పించాలని, బడ్జెట్లో మూలధన వ్యయం ఎక్కువ చేయాలని ,రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేయ వద్దని ,కృష్ణానది యాజమాన్య బోర్డ్ కార్యాలయాన్ని తెలంగాణ రాష్ట్రం నుండి ఆంధ్రప్రదేశ్ కు తెప్పించి కర్నూల్లో గాని శ్రీశైలంలో గాని ఏర్పాటు చేయాలని ,పోలవరం ప్రాజెక్టు అథారిటీ కార్యాలయాన్ని తెలంగాణ రాష్ట్రం నుండి ఆం ధ్రప్రదేశ్ కు తెప్పించి రాజమండ్రిలో ఏర్పాటు చేయాలని తులసి రెడ్డి సూచిం చారు.

## ప్రజాసేవే ఆమ్ ఆద్మీ పార్టీ లక్ష్యం..



**వేంపల్లి: నవంబర్ 09 (ప్రభాత వార్త ):**

ప్రజా సమస్యల పట్ల ఆమ్ ఆద్మీ పార్టీ స్పందించిన తీరు హర్షినియమని వేంపల్లి మండలానికి చెందిన మహమ్మద్, కబ్బు,సమద్, హబీబ్,షామీర్ తో పాటు పలువురు యువకులు ఆమ్ ఆద్మీ పార్టీ కడప జిల్లా కోఆర్డినేటర్ రహ మతుల్లా, కడప జిల్లా కో కన్వీనర్ దాదా పీర్ సమక్షంలో వారు పార్టీ క్యాప్ ను ధరించి ఆమ్ ఆద్మీ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రహం తుల్లా మాట్లాడుతూ వేంపల్లి పట్టణంలో ప్రజా సమస్యలపై నిరంతరం అధికా రుల దృష్టికి తీస్కొని వెళ్లి సమస్య పరిష్కారం చేయడం కోసం శ్రమిస్తున్న ఆమ్ ఆద్మీ పార్టీని గుర్తించడం అభినందదాయకమని గత పది ఏళ్లుగా అనేక ప్రజా సమస్యలపై గళం విప్పి సమస్యల నియంత్రణ చర్యలకు శ్రమిస్తున్న ఆ మ్ ఆద్మీ పార్టీని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు, మరియు గత 11 ఎల్లుగా ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ చేస్తున్న ఉచిత విద్యుత్, తాగునీరు, సాగునీరు, వి ద్యా, వైద్యం, మహిళ ఉచిత బస్సు, ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి ని ర్మూలన వంటి ప్రజా గవర్నెన్స్ అమలు చేయడంలో మరియు జాతీయ పా ర్టీగా గుర్తింపు పొందినందున దేశ ప్రజలకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలు పుకుంటున్నామన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ వ్యవస్థాపకులు అరవింద్ కేజ్రీవాల్ అమలు చేసిన పథకాలే నేడు కాంగ్రెస్, బిజెపి కూటమి ప్రభుత్వాలు జనాలకు హామీలగా తమ హామీలుగా చెప్పుకునే దుస్థితికి దిగజారాయని ప్రజల పట్ల అంత ముందుచూపు ఉన్న వారైతే ఇంతకు మునుపే ఎందుకు ఈ పథకాలు ఇవ్వలేదు అంటూ కేంద్ర బిజెపి, కాంగ్రెస్ పార్టీలను దుయబట్టారు , మరియు ప్రజల కోసం ప్రజా సమస్యల పైన పోరాడినందుకు ఆమ్ ఆద్మీ పార్టీ ఎప్పుడు సంసిద్ధమే అని ప్రజలు కూడా ఆమ్ ఆద్మీ పార్టీని ఆదరించేందుకు ముందుకు రావాలని సమస్యల పరిష్కారం కోసం పార్టీని బలోపేతం చేసే దిశగా ముం దడుగు వేయాలని రహంతుల్లా ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆప్ మండల సభ్యులు బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమం పోస్టర్లు విడుదల



పోస్టర్లను విడుదల చేస్తున్న మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి

**పులివెందుల, నవంబర్ 9 , ప్రభాతవార్త :**

మెడికల్ కళాశాలను ప్రైవేటీకర ణను నిరసిస్తూ వైకాపా అధినేత వైయస్ జగన్ మోహ న్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా వైకాపా ఆధ్వర్యంలో చేపట్టనున్న ప్రజా ఉద్యమం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి అని ము న్సిపల్ ఇంచార్జి వైయస్ మనోహర్ రెడ్డి అన్నారు. ఆదివారం పులివెందుల పట్టణంలోని స్థానిక జగన్ క్యాంప్ కార్యాలయంలో స్థానిక నాయకులతో కలిసి పోస్టర్ విడుదల చేశారు. నవంబర్ 12 వ తేదీ ఈ మాహా ఉద్య మం కార్యక్ర మంలో వైకాపా నాయకులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేసి వ్యతిరేకతను ప్రభుత్వం కు తెలిసేలా చేయాలని అన్నారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్ర సాద్,వైసీపీ నాయకులు హాల్ గంగాధర్ రెడ్డి,ఒతురు రసూల్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు అవివేక చర్య

**పులివెందుల నవంబర్ 9 ప్రభాత వార్త :**



కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేయడం తగదు అని మున్సిపల్ ఇంచార్జి వైయస్ మ నోహర్ అన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశా ల మేరకు ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి సూచనతో చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం లో భాగంగా ఆదివారం 14 వ వార్డు వెంకటాపురం బీసీ కాలనీ లో జరిగిన రచ్చబండ ,కోటి సంతకాల సేకం ణ కార్యక్రమానికి మున్సిపల్ ఇంచార్జి వైయస్ మనోహర్ రెడ్డి హాజరయ్యారు. కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం వలన కలిగే నష్టాలను వివరించారు. అనంతరం ప్రజలు స్వచ్ఛందంగా సంతకాల చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ ,పట్టణ కన్వీనర్ హాల్ గం గాధర్ రెడ్డి ,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప ఓ రసూల్ ,పట్టణ ఉపా ధ్యక్షుడు కిషోర్,కౌన్సి లర్ విజయ్,కో ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి,వైసీపీ సీనియర్ నాయకులు ఆంజనేయులు నాయుడు ,రమేష్ నాయుడు,వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మొహాన్ని మెరిపిస్తాయి



**చర్మం ప్రకాశ వంతంగా మార దానికి.. ముఖవర్చస్సు మరింతగా ఇనుమడించడానికి ఫేషియల్స్ వేసుకోవడం సహజం అయితే వాటితో పాటు అప్పుడప్పుడూ ఫేస్ పీల్స్ కూడా వేసుకుంటూ ఉండాలి. అయితే ఫేస్ పీల్స్ అనగానే.. పార్లర్‌కే వెళ్లక్కర్లేదు. ఇంట్లో లభ్యమయ్యే పదార్థాలను ఉపయోగించే అద్భుతమైన ఫేస్ పీల్స్ తయారుచేసుకుని, ముఖానికి వేసుకోవచ్చు. మరి, ఆ పదార్థాలేంటి తెలుసుకుందాం..**

**కీరాదోస..** అరకప్పు కీరాదోస గుజ్జు తీసుకుని అందులో కోడిగుడ్డులోని తెల్లసొన, చెంచా నిమ్మరసం వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి ప్యాక్‌లా వేసుకుని 20 నిమిషాలు ఆరనివ్వాలి. తర్వాత గోరువెచ్చని నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. ఇందులో ఉన్న కీరాదోస.. పిగ్మెంటేషన్ సమస్యను తగ్గించడంతో పాటు ముడతలు, సన్నని గీతలు వంటివి కూడా తగ్గుముఖం పట్టేలా చేస్తుంది.

**ఫైనాపిల్ /బొప్పాయి..** అరకప్పు ఫైనాపిల్ ముక్కలు, పావు కప్పు బొప్పాయి ముక్కలు తీసుకుని మెత్తని పేస్టులా చేసుకోవాలి. తర్వాత అందులో అరచెంచా ఆర్గానిక్ తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి మాస్క్‌లా వేసుకుని 20 నిమిషాలు ఆరనివ్వాలి. తర్వాత గోరువెచ్చని నీటితో ఓసారి, చల్లని నీటితో మరోసారి ముఖాన్ని శుభ్రం చేసుకుని పొడి వస్త్రంతో తుడుచు కోవాలి.

**ఓట్స్‌తో..** బాగా గిలక్కొట్టిన కోడిగుడ్డులోని తెల్లసొనలో మెత్తగా చేసుకున్న అరచెంచా అవకాడో, రెండు చెంచాల తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమానినన ముఖానికి ప్యాక్‌లా అప్లై చేయాలి. 20 నిమిషాలు ఆరనిచ్చి తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఈ మాస్క్ వేసుకోవడం వల్ల చర్మంపై ఉండే బ్లాక్‌హెడ్స్ సులభంగా తొలగిపోతాయి.

**ఆవకాడోతో..** బాగా గిలక్కొట్టిన కోడిగుడ్డులోని తెల్లసొనలో మెత్తగా చేసుకున్న అరచెంచా అవకాడో, రెండు చెంచాల తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి ప్యాక్‌లా అప్లై చేయాలి. 20 నిమిషాలు ఆరనిచ్చి తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఈ మాస్క్ చర్మంలోని తేమని అధిక సమయ నిలిపి ఉంచడానికి బాగా తోడ్పడుతుంది. ఫేస్ పీల్స్ వేసుకున్న తర్వాత ఎండలోకి వెళ్లే ముందు సన్‌స్క్రీన్ లోషన్ విధిగా రాసుకోవాలి. లేదంటే ట్యాన్ సమస్య బారిన పడే అవకాశాలు ఎక్కువ.



# చక్కటి ప్రణాళిక అవసరం



పట్టు చిక్కాలంటే ప్రణాళిక అవసరం ఈ తరం మహిళలు ఇంటి నిర్వహణే కాదు ఆఫీసు బాధ్యతల్నీ ఆత్మవిశ్వాసంతో అందిపుచ్చుకుంటున్నారు. అయితే, ఇక్కడ రాణించాలంటే కొంత నేర్పరితనం, మరికొన్ని మెలకువలనూ అలవరుచుకోవాలి.

అవేంటంటే..

- పనులు సమర్థంగా పూర్తి చేయాలంటే దాని మీద కచ్చితమైన అవగాహన ఉండాలి. అప్పుడే వాటిల్లో దేనికి ఎలాంటి ప్రాధాన్యం ఇవ్వాలో అర్థమవుతుంది. చక్కటి ప్రణాళిక తెలుసుకోగలుగుతారు. పని ఒత్తిడిని తగ్గించుకోగలరు.
- . పని ప్రదేశంలో సానుకూల వాతావరణం లేకపోతే అది ఉత్పాదకత మీద ప్రతికూల ప్రభావం చూపిస్తుంది. అందరినీ కలుపుకొని పోవడం, ఉద్యోగుల సమస్యలపైనా దృష్టిపెట్టడం, వెనకబడిన వారికి చేయూతనివ్వడం వంటివన్నీ మీకు బలాన్ని చేకూరుస్తాయి. ఎంతటి క్లిష్ట పరిస్థితుల్లో అయినా మీతో కలిసి పనిచేయడానికి వారూ ఆసక్తి చూపుతారు. ఆ బృంద స్ఫూర్తి కెరియర్‌లో ముందుకు వెళ్లేందుకు సాయం చేస్తుంది.
- అందరికీ అన్నీ తెలిసి ఉండాలనేం లేదు. కానీ, ఎప్పటికప్పుడు మార్కెట్ అవసరాలకు అనుగుణంగా మీ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడం ద్వారా మరింత వేగంగా, సమర్థంగా పనిచేయొచ్చు. అనుభవజ్ఞుల సలహాలు, సూచనలను పాటించడం ద్వారా పనిని మెరుగుపరుచుకోవచ్చు.


**TENDER NOTICE**

Whereas to inform to the public that my client Ghori Mohammad Hasheem, S/o. G.M. Nizamuddin, aged 13 years, Minor, Muslim Studying 9th Class in Bhashyam School, ITI Circle, permanent Resident at Door No.46/197-10, Sattar Colony, Kadapa City now residing at maternal uncle/Next friend/ Guardian at D.No.53/19-4-9, Nabikot, Kadapa City, YSR Kadapa Dist.-516003, who is the Minor plaintiff filed the original suit through his maternal uncle/Next friend / Guardian by name Shaik mahammad Saleem S/o Shaik Sahib jan aged 47 years, Muslim, Private Employee, resident of D.No.53/19-4-9, Nabikot, Kadapa City, YSR Kadapa Dist. -516003 against the his Natural Father by name Gulam Mohammad Nizamuddin S/o Gulam Mohammad aged 42 years, Private Employee/business, Resident at Door No.46/197-10, Sattar Colony, Kadapa City in vide OS No.96/2025 on the file of the Hon'ble Additional Senior Civil Judge Kadapa for the partition along with permanent injunction of the schedule mentioned property. Further the said maternal Uncle / Next Friend / Said Saleem filed the petition to grant Ad-Interim Injunction against Natural Father of minor/Ghori Mohammed Hasheem in favor of minor / Ghori Mohammed Hasheem as against his father / natural father, their men agents associates or any authorized person restraining them from alienating by way of Gift, sale, Mortgage or any agreement of sale etc., in the schedule mentioned property in favor of 3rd parties pending disposal of the said main suit. The Hon'ble Court granted the Ad-interim injunction in favor of minor / Ghori Mohammed Hasheem / plaintiff in said suit in vide IA No.277/2025 in vide OS No.96/2025 orders dated 04/09/2025. If any person dealing with the schedule mentioned property in contrary to the said injunction order will do so at his or her own risk and will be liable for contempt of court and legal consequences as per procedure of law, if any transaction occurred it is not binding upon my client. Hence the public Notice.

**SCHEDULE :** Kadapa District, Kadapa Rural Sub-District, within Kadapa Municipal Corporation, Chemmumiyapeta Village fields, Kagitalapenta, Ground floor house and vacant site bearing New D.No.46/197-10 (old D.No.3/198).

Sircar Punji D.No.546, out of 1.69 cents out of 0.60 cents out of 0.10 cents 827 Square links, to an extent of 0.02 Cents 651 Square links with Assessment No.1013087511, bounded by : **East :** Vacant Site / Property of Barkatullah, **West :** 20 feet Road, **North :** 10 feet Road, **South :** 2 feet joint Passage (Sandu), Thereafter house of Shaik Shamiullah

**S. Mohammed Ghouse, S.Md. Ibrahim Sadaq**
Advocates for plaintiff, Kadapa.

# సమస్య కృషితో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసుకుందాం

లక్కిరెడ్డిపల్లి : నవంబర్ 09 ప్రభాతవార్త

సమిష్టి కృషితో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసుకుందామని వైయస్ఆర్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని పందిళ్ళపల్లె గ్రామ ప్రజలు, వైయస్ఆర్సీపీ కార్యకర్తలు నాయకులతో నిర్వహించిన రచ్చబండ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ పరిశీలకులు, వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డప్పగారి రమేష్ కుమార్ రెడ్డి, ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి ప్రాంతంలో వైయస్ కుటుంబంతో ఎన్నో శాశ్వత అభివృద్ధి పనులు జరిగాయన్నారు. వెలిగల్లు, శ్రీనివాసపురం, జరికోన ప్రాజెక్టు, రాయచోటిగా రింగ్ రోడ్డు, పట్టణానికి శాశ్వత త్రాగునీటి పరిష్కారం, జిల్లా కేంద్రం చేయడం, అన్ని గ్రామాలలో గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ క్లినిక్‌ల నిర్మాణాలు జరిగాయన్నారు. కూటమి పాలనలో బెల్ట్ షాపుల ద్వారా అక్రమ మద్యం ఎక్కడ చూసిన దొరుకుతొందన్నారు. మద్యం ద్వారా వచ్చే ఆదాయం పైనే ప్రభుత్వం దృష్టి పెట్టింది గాని ప్రజల ఆరోగ్యంపై దృష్టి సారించడం లేదన్నారు. కార్యకర్తలకు ఎలాంటి కష్టం వచ్చిన మేము ఎల్లవేళలా తోడుగా ఉంటామని ఆయన భరోసా కల్పించారు. హిందూపురం పార్లమెంట్ పరిశీలకులు వైఎస్ఆర్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య హక్కును వ్యాపారంగా మలచే ఫోటో ప్రభుత్వం రత్నాలు దుర్మార్గమని ఆయన ధ్వజం ఒత్తారు మాజీ సీఎం


మాట్లాడుతున్న వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి

వైఎస్ జగన్మోహన్ రెడ్డి దూరదృష్ట స్థాపించిన 17 ప్రభుత్వం మెడికల్ కళాశాలలు రాష్ట్రంలోని అనేక పేద మధ్యతరగతి కుటుంబాలకు ఆశా కిరణాలు నిలుస్తున్నాయన్నారు. అలాంటి ప్రజాహిత సంస్థలను ప్రైవేటు వర్గాలకు అప్పగించాలని ప్రభుత్వం ప్రయత్నించడం ప్రజా వ్యతిరేక దురాలోచన అని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. కోటి మంది సంతకాల రూపంలో ప్రజాభిప్రాయన్ని గవర్నర్ కుఅందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రెడ్డయ్య, మాజీ మార్కెట్ సభ్యులు సయ్యద్ అమీర్, సర్పంచ్లు వెంకటనారాయణ రెడ్డి, సిద్ధక నాగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, మహేంద్రబాబు, జగన్మోహన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి స్టేట్ యూత్ వింగ్ వినయ్ కుమార్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు మల్ రెడ్డి, నారాయణరెడ్డి, జయచంద్రారెడ్డి, లక్ష్మి రెడ్డి, విశ్వనాథరెడ్డి, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం



ముద్దనూరు, నవంబర్ 09, ప్రభాతవార్త:

పట్టణంలోని శ్రీ వివేకవర్ధిని జూనియర్ కాలేజీ నందు ఆదివారం పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన సమావేశాన్ని నిర్వహించారు. 1996-98 సంవత్సరంలో ఇంటర్ విద్యనభ్యసించిన 70మంది విద్యార్థులు పాల్గొని అలనాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకొని విద్యను బోధించిన గురువులను సన్మానించారు. వీరిలో ప్రిన్సిపాల్ పెద్దిరెడ్డి, అంకాళ రెడ్డి, పుల్లారెడ్డి, సాంబశివ రెడ్డి తదితర విశ్రాంత అధ్యాపకులకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు,

## సైన్స్ అభివృద్ధికి కృతిమ మేధ ఎంతో ఉపయోగ పడుతుంది



మాట్లాడుతున్న సైన్స్ క్లబ్ అధ్యక్షులు

ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 9, ప్రభాతవార్త :

సైన్స్ అభివృద్ధికి కృతిమ మేధ ఎంతో ఉపయోగ పడుతుందని సర్ సి.వి. రామన్ సైన్స్ క్లబ్ సైన్స్ క్లబ్ అధ్యక్షులు వి. వంశీ కృష్ణ తెలిపారు. ఆదివారం సర్ సి.వి. రామన్ సైన్స్ క్లబ్, ప్రొద్దుటూరు వారి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక వై. వి. యస్. మునిసిపల్ బాలికల ఉన్నత పాఠశాల, ప్రొద్దుటూరులో సైన్స్ ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన చాపాడు ఎంఈఓ2 వంశీ కృష్ణ మాట్లాడుతూ కృత్రిమ మేధతో విద్యలో నూతన ఆవిష్కరణలు సాధ్యమని పేర్కొన్నారు. క్లబ్ గౌరవాధ్యక్షులు గోపీనాథ్ రెడ్డి, విజయ భాస్కర్ మాట్లాడుతూ, ఎఐ సాంకేతికత విద్యా రంగానికి మేలుచేస్తోందని వివరించారు. రవి ప్రకాష్ మాట్లాడుతూ, ప్రతి ఉపాధ్యాయుడు కృత్రిమ మేధ సాయంతో బోధనలో సృజనాత్మక మార్పులు తీసుకురావాలని సూచించారు. మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల సీనియర్ లెక్చరర్ బోటనీ, రిసోర్స్ పర్సన్ డాక్టర్ పి.వి. కృష్ణా రెడ్డి మాట్లాడుతూ గామా యాప్, చాట్‌జిపిటి, విజిల్ ఏఐ" వంటి యాప్‌ల ద్వారా కృత్రిమ మేధను వినియోగించి బోధనను మరింత సులభంగా, అర్థవంతంగా చేయడం పై సమగ్ర అవగాహన కల్పించారు. సైన్స్ క్లబ్ సెక్రటరీ బి. అల్లా బకష్ మాట్లాడుతూ, సైన్స్ క్లబ్ కార్యక్రమాలను ప్రతి పాఠశాలలో వినియోగించుకుని, ఏఐ ఫలితాలను విద్యార్థులకు అందించాలియని అన్నారు. సైన్స్ ఉపాధ్యాయులతో పాటు ఇతర సబ్జెక్టుల ఉపాధ్యాయులూ పాల్గొని బోధనలో ఎఐ వినియోగంపై వివరాలు తెలుసుకున్నారు. మొత్తం 50 మంది ఉపాధ్యాయులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మహిళా క్రికెట్ క్రీడాకారిణి శ్రీచరణికి సన్మానం

కడప కార్పొరేషన్ నవంబర్ 9 ప్రభాతవార్త:



కడప కీర్తి అంతర్జాతీయ స్థాయిలో నిలిపి ఆంధ్ర రాష్ట్ర యువతకు మహిళా క్రికెటర్ శ్రీచరణి స్ఫూర్తిగా నిలిచిందని కడప జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు శివ శంకర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు కడపలో శ్రీచరణినీ వ్యాయామ ఉపాధ్యాయులు కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృషి, పట్టుదల, అంకితభావం, క్రమశిక్షణతో మంచి ఆట ప్రదర్శించిన శ్రీచరణి వరల్డ్ కప్‌లో చోటు దక్కించుకుందని కొనియాడారు. నిరంతర కటోర సాధన చేస్తే ఎంతటి విజయాన్ని అయినా సాధించవచ్చు అన్న దానికి నిదర్శనం కడప మహిళా క్రీడాకారిణి శ్రీచరణి అని అభిప్రాయపడ్డారు.

## మాజీ సర్పంచ్ నారాయణరాజుకు పరామర్శ

లక్కిరెడ్డిపల్లి: నవంబర్ 09 ప్రభాత వార్త


నారాయణరాజును పరామర్శిస్తున్న టిడిపి నాయకులు

మండల పరిధిలోని కర్నూతల పంచాయతీ వెంకట్రాజుగారి పల్లెకు చెందిన మాజీ సర్పంచ్, టిడిపి సీనియర్ నాయకులు నారాయణ రాజు గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మాజీ డిసిసి బ్యాంక్ డైరెక్టర్ పోలీస్ సుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డిలు ఆదివారం ఆయన స్వగృహం వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన అతి త్వరలోనే పూర్తిస్థాయిలో సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాజేంద్రరెడ్డి, టీడీపీ నాయకులు బడుగు వాసుదేవుడు, పోల్ రెడ్డి దేవప్రకాష్ రెడ్డి, గురుమూర్తి, వెంకటేష్, ధర్మారెడ్డి, జొన్న శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## అరికల పంచాయితీ జనరల్ సెక్రటరీగా పవన్‌కుమార్

రామసముద్రం, నవంబర్ 9 ప్రభాతవార్త :



మండలంలోని అరికల పంచాయితీ కోకన్వీనర్, జనరల్ సెక్రటరీగా వీరనాల పవన్‌కుమార్‌ను నియమించినట్లు టిడిపి కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు అందాయి. ఈ సందర్భంగా పవన్‌కుమార్ మాట్లాడుతూ పంచాయితీలోని అన్ని గ్రామాల అభివృద్ధి, టిడిపి పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతానన్నారు. నాకు ఈ పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,, డిప్యూటి ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్,ఐటి మంత్రి నారలోకేష్, ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, నియోజకవర్గ అబ్జర్వర్‌లు గురుమూర్తిగౌడ్, రాజు, మండల అబ్జర్వర్ శ్రీనివాసులునాయుడు, మండల టిడిపి అధ్యక్షులు విజయకుమార్‌గౌడ్‌లకు ధన్యవాదాలు తెలిపారు.

## శాంతి సందేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం అభినందనీయం

ఏపీ రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ బేపారి జాకీర్ అహ్మద్



ప్రొద్దుటూరు నవంబర్ 9 ప్రభాతవార్త

అత్యంత కరుణామయుడు కృపాశీలుడు విశ్వ కారుణ్యామూర్తి అయినా మహమ్మద్ ప్రవక్త సలుల్లా సలైహి జీవిత చరిత్ర అనే అంశాన్ని ఉమ్మడి కడప జిల్లా వ్యాప్తంగా కడప ఇస్లామిక్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించి మహమ్మద్ ప్రవక్త శాంతి సందేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం అభినందనీయమని ఏపీ రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ బేపారి జాకీర్ అహ్మద్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక షాది మంజీల్ లో కడప ఇస్లామిక్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్విజ్ పోటీల విజేతలకు నగదు ప్రోత్సాహంతో పాటు బహుమతుల ప్రధానోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సందర్భంగా ఆయన చేతుల మీదుగా మొదటి ద్వితీయ తృతీయ మరియు పోటీల లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత కరుణామయుడు కృపాశీల్లుడు అయిన మహమ్మద్ ప్రవక్త కురాన్ లోని అంశాలను శాంతి సందేశాలను ప్రజల హక్కుల గురించి సమాజానికి తెలియజేసే ప్రయత్నం చేయడం మంచి పరిణామం ఉన్నారు. మహమ్మద్ ప్రవక్త ఆనాడే స్త్రీలకు సమాన హక్కు కల్పించారని వివరించారు. స్త్రీలను ఎంతో ఉన్నత స్థానంలో చూశారన్నారు. అలాంటి ఖురాన్ సందేశాన్ని విద్యార్థులలో కూడా ఆధ్యాత్మిక భావాలు కలిగించాలన్న ప్రయత్నమే క్విజ్ పోటీలు నిర్వహించడం అన్నారు. కడప ఇస్లామిక్ వెల్ఫేర్ సొసైటీ ఈ క్విజ్ పోటీలను నిర్వహించి విద్యార్థులను ప్రోత్సహించే విధంగా బహుమతులను ప్రదానం చేసిన డాక్టర్ ఎఫ్ ఎం ముక్తియర్ అహ్మద్ కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కడప జిల్లాలోని ఉపాధ్యాయులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డిప్యూటి సిఎంను కలిసిన చైర్మెన్

మదనపల్లె, నవంబర్ 9 ప్రభాతవార్త :


డిప్యూటి సిఎంతో శివరామ్

ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ను మార్కెట్‌యార్డు చైర్మెన్ జంగాల శివరామ్ ఆదివారం కలిశారు. చిత్తూరు జిల్లా పలమనేరుకు విచ్చేసిన ఉప ముఖ్యమంత్రిని ఆయన కలసి ఈనెల 13 వ తేది మార్కెట్‌యార్డు చైర్మెన్, పాలకమండలి ప్రమాణ స్వీకారానికి విచ్చేయాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా డిప్యూటి సిఎంకు చైర్మెన్ అరుదైన పుస్తకాన్ని బహుకరించారు. ఏనుగు టంగ్ ఉపయోగించి చేసిన అరుదైన పుస్తకం కలప వాడకుండా ప్రపంచంలోనే అత్యంత అరుదైన పుస్తకం ఇదని తెలిపారు. అనంతరం పుస్తకం యొక్క గొప్పతనం గురించి డిప్యూటి సిఎం అడిగి తెలుసుకొన్నారు. అనంతరం చైర్మెన్ జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్ రాందాస్‌చౌదరితో కలసి పీలేరు ఎమ్మెల్యే నల్లారికిషోర్‌కుమార్‌రెడ్డిని ప్రమాణ స్వీకారానికి విచ్చేయాల్సిందిగా ఆహ్వానించారు.

## బంజారా సేవాసంఘం జిల్లా అధ్యక్షులుగా నాగూనాయక్

మదనపల్లె, నవంబర్ 9 ప్రభాతవార్త :


ఐక్యమత్యాన్ని చాటుతున్న కమిటీ సభ్యులు

బంజారా సేవాసంఘం అన్నమయ్య జిల్లా అధ్యక్షులుగా బి.నాగూనాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఆదివారం ఆల్‌ఇండియా బంజారా సేవా సంఘం జిల్లాలో ఉన్న మండల కమిటీల ప్రమాణస్వీకారం సుగాలిమిట్ట వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆల్ ఇండియా బంజర సేవాసంఘం రాష్ట్ర అధ్యక్షులు బాణ చక్రీనాయక్, రాష్ట్రప్రధాన కార్యదర్శి రాంబాబునాయక్, యువజన అధ్యక్షులు చౌహాన్‌లు పాల్గొన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా పి.శంకర్‌నాయక్, జిల్లా కోశాదికారిగా రవీంద్రనాయక్, జిల్లా ఆర్గనైజింగ్‌సెక్రటరీగా ఎం.రెడ్డినాయక్, జిల్లా యువజన అధ్యక్షులుగా మనోజ్‌కుమార్‌నాయక్, ప్రధాన కార్యదర్శిగా వెంకటేష్‌నాయక్, ఉపాధ్యక్షులుగా కుమార్‌నాయక్, మదనపల్లె జనరల్ సెక్రటరీ రమేష్‌నాయక్, ఉపాధ్యక్షులుగా సాయిప్రసాద్‌నాయక్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. వీరందరూ ముఖ్య అతిథుల ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నాగూనాయక్ మాట్లాడుతూ కమిటీ సభ్యులు ఐక్యంగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

## హెల్పింగ్‌మైండ్స్‌చే అయ్యప్ప భక్తులకు భిక్ష

మదనపల్లె, నవంబర్ 9 ప్రభాతవార్త :

హెల్పింగ్‌మైండ్స్ ఆధ్వర్యంలో ఆదివారం జ్ఞానోదయ స్కూల్ నందు అయ్యప్పస్వామి భక్తులకు భిక్షా కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత అయ్యప్పస్వామి చిత్రపటానికి పూజలు నిర్వహించి హారతి ఇచ్చి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్పింగ్‌మైండ్స్ వ్యవస్థాపకులు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ ఆనవాయితీగా ప్రతి ఏటా సోదర భావంతో మతసామరస్యాన్ని పెంపొందిస్తూ అయ్యప్ప భక్తులకు భిక్షా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. గత 12ఏళ్ళ నుండి అయ్యప్పస్వామి భక్తులకు తమ సంస్థ ఆధ్వర్యంలో భిక్షా కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందన్నారు. అంతేకాకుండా పలు సేవా కార్యక్రమాలు కూడా తమసంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్‌మైండ్స్ సభ్యులు ఖాదర్ ఖాన్, సునీల్, హనీస్,షమీర్, నవీన్, ఉమర్, రెడ్డిశేఖర్ పాల్గొన్నారు.


అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

## వేమన సతీష్‌పై వస్తున్న ఆరోపణలు అవాస్తవం

మదనపల్లె, నవంబర్ 9 ప్రభాతవార్త :



తానా అధ్యక్షులు, టిడిపి నాయకులు వేమన సతీష్‌పై వస్తున్న ఆరోపణలు అవాస్తవమని అఖిల భారత గోసంరక్షణ్ మహాసంఘ్ రాష్ట్ర అధ్యక్షులు వేంపల్లి అష్రఫ్ స్పష్టం చేశారు. ఆదివారం పట్టణంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తానా అధ్యక్షుడిగా ఆయన విశేష సేవలు అందించారని అటువంటి వ్యక్తిపై రైల్వేకోడూరుకు చెందిన సుధామాధవి, ఆమె భర్త ఎమ్మెల్యే టికెట్‌కు రూ.7కోట్లు తీసుకొన్నట్లు వస్తున్న ఆరోపణలు అవాస్థవమన్నారు. సుధామాధవి గతంలో వేమన సతీష్ రూ.2కోట్లు తీసుకొన్నారని, మరోసారి ఆయనకు సంబంధం లేదని చెప్పిన వీడియోలను పాత్రికేయుల ముందు ఉంచారు. కేవలం ఆయన ప్రతిష్టను దెబ్బతీసేందుకు కుట్ర పన్నుతున్నట్లు అనుమానం వ్యక్తపరిచారు. ప్రజలు, పార్టీకోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టిన వ్యక్తిపై ఇలాంటి ఆరోపణలు రావడం విడ్డూరంగా ఉందన్నారు. వేమన సతీష్‌పై వచ్చిన ఆరోపణలను పూర్తిగా నేను ఖండిస్తున్నానని సుధామాధవి భేషరతుగా సతీష్‌కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## కులగణన, బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి



కడప కార్పొరేషన్ నవంబర్ 9 ప్రభాతవార్త:

బీసీలు ఎదురుకుంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర స్థాయి సమావేశంలో బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జనగణనతో పాటే సమగ్ర కుల గణనను శాస్త్రీయంగా నిర్వహించి, ఆపై జనాభా దామాషా మేరకు బీసీల రిజర్వేషన్లను చట్టబద్ధంగా అమలు చేయాలని కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు చట్టసభలలో 33 శాతం, స్థానిక సంస్థలలో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. బీసీ రక్షణ చట్టాన్ని తక్షణమే అమలు చేయాలి. క్రిమిలేయర్ విధానాన్ని వెంటనే రద్దు చేసి అన్ని వర్గాల బీసీ లకు ప్రభుత్వ ఫలాలు అందే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆదివారం రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం కడప జిల్లా అధ్యక్షులు బత్తల లింగ మూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి ములకాని త్రివిక్రమ్, రాజకీయ విభాగం జిల్లా అధ్యక్షులు బొర్రా రామాంజనేయులు, నగర కమిటీ అధ్యక్షులు జీనిగిరి నరసిన్హహ, నగర కమిటీ ప్రధాన కార్యదర్శి గొడుగు హరికుమార్, జిల్లా ఉపాధ్యక్షులు ఓబయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి కందుకూరి రానా ప్రతాప్ పాల్గొన్నారు.

## కొండమ నాయుడు మృతి బాధాకరం

సుండుపల్లి,నవంబర్ 09, ప్రభాతవార్త :



మండల పరిధిలోని చిన్న గొల్ల పల్లి గ్రామం రామవాండ్ల పల్లెకు చెందిన టిడిపి నాయకులు కోటికే సుబ్బారామప్ప బామ్మర్ది కొండమనాయుడు దంపతులు ఆదివారం ద్విచక్ర వాహనంపై వెళుతుండగ సంబేపల్లె మండలం మోటుకువండ్లపల్లె దగ్గర రోడ్డు ప్రమాదంలో కొండమనాయుడు మృతి చెందగా, అతని భార్య గాయలతో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకొన్న టిడిపి బీసీ సాధికార సమితి పాల ఏకరి రాష్ట్ర కన్వీనర్ కోడూరు అబ్జర్వర్ గురిగింజకుంట శివప్రసాద్ నాయుడు (గుట్ట బాబు) కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ కొండమనాయుడు మృతి బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపి బీసీ సాధికార సమితి పాల ఏకరి రాజంపేట నియోజకవర్గం కమిటీ సభ్యులు గురిగింజకుంటరెడ్డి మల్లప్పనాయుడు, చిట్టెం రామచంద్ర, నాగార్జుననాయుడు, రెడ్డి చైతన్య, ముద్దుశెట్టి రామయ్య, రవి, అశోక్‌నాయుడు, శ్రీకన్నా నాయు డు, యద్దయ్యనాయుడు, గురిగింజకుంట అజయ్‌నాయుడు, నాగార్జుననాయుడు, వెంకటసుబ్బయ్య, రెడ్డిచర్ల వెంకటరమణ, బొగ్గడా సుధాకర్ పాల్గొన్నారు.

## పెద్దశెట్టిపల్లి గ్రామంలో బడిగుడి సేవా కార్యక్రమం



ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 9, ప్రభాతవార్త:

మండలంలోని పెద్దశెట్టిపల్లె గ్రామంలో శ్రీ చెన్నకేశవుడు, శివుడు, ఆంజనేయస్వామి వెలసిన ఆలయంలో ఆదివారం బడి గుడి సేవా కార్యక్రమం బడి గుడి ప్రొద్దుటూరు శాఖ సేవా సమితి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాల పరిశుభ్రత, ప్రక్షాళన, మొదలగు సేవా కార్యక్రమాలు సమితి సభ్యులు నిర్వహించారు. వద్దిపర్తి వారి శిష్యురాలు మాధవి సంచాలకత్వంలో, డాక్టర్ మూలె. రామమునిరెడ్డి పర్యవేక్షణలో, గ్రామస్థుల సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించారు.

## అసైన్డ్‌మెంట్ లబ్ధిదారులకు భూములు చూపాలి

బ్రహ్మంగారిమఠం నవంబర్ 09 ప్రభాతవార్త

మండలంలో అసైన్మెంట్ లబ్ధిదారులకు, భూములు కొనుగోలు చేసిన పేదలకు భూములు పంచి భూఆక్రమణలకు పాల్పడిన వ్యక్తుల మీద నకిలీ రికార్డులకు సహకరించిన రెవెన్యూ అధికారుల మీద కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి శివకుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం సుందరయ్య భవన్ నందు సిపిఎం రెండు రోజుల రాజకీయ శిక్షణ తరగతులలో భాగంగా ఉదయం వెంకటేశ్వర్లు మధ్యాహ్నం జి,శివకుమార్ క్లాసులు బోధించారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ మండలంలో పదిహేను వేల ఎకరాలు భూఆక్రమణలు జరిగాయని ఆయా గ్రామాల్లోని రాజకీయ ఆర్థిక అంగ బలం కలిగిన వారు భూములను ఆక్రమించుకొని ఉన్నారని భూ ఆక్రమణల మీద సిపిఎం పార్టీ జిల్లా వ్యాప్తంగా అనేకమార్లు ప్రజా ఆందోళనలు నిర్వహించామని గతంలో తాసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్ దృష్టికి పదుల సార్లు వివరాలు అందజేసిన రాజకీయ అండదండలతో వాటిని ఆపుతూ వచ్చారని కానీ స్వయంగా మైదుకూరు ఎమ్మెల్యే ఆధారాలు ఇవ్వడం హర్షించదగిన పరిణామన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పరినామాలతో నిజంగా పేదలకు న్యాయం జరుగుతుందా లేదా అన్నది తేలాలని మండలంలో 20 టీములు భూకబ్జాదారుల చిట్టా తేలుస్తుందని ఎమ్మెల్యే చెప్పడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మైదుకూరు మండల కార్యదర్శి షరీఫ్, బ్రహ్మంగారిమఠం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ మండల కమిటీ సభ్యులు హరి, అజయ్ కుమార్, రాజశేఖర్, వాసు, లక్ష్మయ్య, బాలరాజు, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.




## శివయ్యకు ప్రత్యేక పూజలు

రామసముద్రం నవంబర్ 9 ప్రభాతవార్త

మండలంలోని పెద్దకురప్పల్లె గ్రామ పంచాయతీ తిరుమలరెడ్డిపల్లె గ్రామం నుండి ఆర్. నడింపల్లె గ్రామ సమీపంలో ఉన్న మహాశివుడుకి కార్తీక మాసం సందర్భంగా ఆర్ టీసీ విశ్రాంతి ఉద్యోగి రవీంద్రనాథ్ రెడ్డి, వెంకటరత్నమ్మ దంపతులు స్వామి వారికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి మల్లిఖార్జున స్వామి వేద మంత్రాలతో స్వామివారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## కలికిరిలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం


కోటి సంతకాల సేకరణ పత్రాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

పీలేరు నవంబర్ 9 ప్రభాతవార్త:

రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు ప్రైవేట్‌పరం కాకుండా ప్రభుత్వం కొనసాగించాలని ఈ కోటి సంతకాలు కార్యక్రమాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలు మేరకు రాష్ట్రమంతటా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు అందుబాటులో ఉన్న మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడం చాలా దారుణమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి హరి విమర్శించారు. కావున మెడికల్ కాలేజీలు ప్రైవేటు పరం కాకుండా కోటి సంతకాలు కార్యక్రమం ప్రారంభించి కోటి సంతకాలు పత్రములు రాష్ట్ర గవర్నర్ కు అందజేసి ప్రైవేటుపరం కాకుండా నిలుపుదల చేయాలని కోరుచున్నారు. ఈ కార్యక్రమంలో సతీష్, విజయ్, అనిల్ రమణ, రహమాన్, నాగరాజ, విశ్వనాథ్ గీతాంజలి, రత్నమ్మ, శ్రీనివాసులు, శివయ్య, వేణు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గేమ్ చేంజర్ నేమ్ చేంజర్ పోస్టర్ ఆవిష్కరణ




కడప కార్పొరేషన్ నవంబర్ 9 ప్రభాతవార్త:

మాజీ సీఎం వైఎస్ జగన్ గేమ్ చేంజర్‌గా ఉంటే ప్రస్తుత ముఖ్యమంత్రి వాటికి పేర్లు మార్చి నేమ్ చేంజర్‌గా మిగిలిపోయారని వైసీపీ యూత్ నగర అధ్యక్షులు గుంటి నాగేంద్ర, వైయస్సార్ డాక్టర్ విభాగం జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగార్జున రెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ నగర అధ్యక్షులు నాగరాజు ఎద్దేవ చేశారు. ఆదివారం కడప వైసీపీ కార్యాలయంలో గేమ్ చేంజర్-నేమ్ చేంజర్ పోస్టర్లను పార్టీ ప్రతినిధులతో కలిసి వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన హయాంలో పథకాలు తీసుకొస్తే, ఆ పథకాలకు పేర్లు మార్చి సీఎం చంద్రబాబు గేమ్ చేంజర్‌గా మారిపోయారన్నారు. కడపలో వైఎస్ రాజారెడ్డి క్రికెట్ స్టేడియం, ఫ్లడ్ లైట్లు, ఆర్ట్స్ కళాశాలలో రన్నింగ్ ట్రాక్, మున్సిపల్ స్టేడియంలో హాకీ కోర్టు మాజీ సీఎం వైఎస్ జగన్ హయాంలో నిర్మాణాలు పూర్తి చేశారన్నారు. పులివెందుల మెడికల్ కాలేజీలోని విలువైన పరికరాలు గుంటూరుకు తరలించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కర్నూలులో లా కళాశాల, బెంచ్ తరలింపు, కొప్పర్తి ఎంఎస్ఎంఈ కేంద్రం తరలించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు బాబు పాల్గొన్నారు.

## సెకండ్ గ్రేట్ టీచర్లకు పదోన్నతులు కల్పించాలి




రాయచోటి, నవంబర్ 9 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం అర్చన విద్యాసంస్థల యందు నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ద్వితీయ కార్యవర్గ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల పండితులకు పాఠశాల సహాయకులుగా పదోన్నతులు కల్పించిన దృష్ట్యా ప్రస్తుతం మిగిలి ఉన్న అన్ని లాంగ్వేజ్ స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులను సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయుల ద్వారా భర్తీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా ఈ సమావేశంలో ప్రస్తుతం ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, విద్యా వ్యవస్థ బలోపేతం, మరియు ఉపాధ్యాయ సంక్షేమ చర్యల అమలుకు సంబంధించిన పలు ముఖ్యమైన తీర్మానాలు ఆమోదించబడ్డాయి. సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొనిగల హైమారావు గత సమావేశం నుండి ఇప్పటి వరకు జరిగిన సంఘ కార్యకలాపాలపై సమగ్ర నివేదికను ప్రవేశపెట్టారు. ఈ నివేదికను సభలో పాల్గొన్న సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. తదనంతరం రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి శ్రీనివాస్ ఆర్థిక నివేదికను ప్రవేశపెట్టారు. ఆర్థిక అంశాలపై చర్చ అనంతరం, భవిష్యత్తులో సంఘం చేపట్టవలసిన కార్యకలాపాలపై సమావేశం సమగ్రంగా చర్చించి సమావేశంలో పలు తీర్మానాలను ఆమోదించిన ఆమోదించారు. సమావేశంలో రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎం. రెడ్డి రమేష్‌బాబు, రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ నడిపినేని వెంకట్రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, జిల్లాఅధ్యక్షులు, ప్రధానకార్యదర్శులు, రాష్ట్రస్థాయిబాధ్యులు పాల్గొన్నారు.

## మర్మకళ ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 9 ప్రభాతవార్త




స్థానిక వైఎంఆర్ కాలనీలో కేర్ అండ్ క్యూర్ దర్మకళా చికిత్సా కేంద్రంలో ఆదివారం వరల్డ్ హెల్త్ డెవలప్మెంట్ అండ్ హ్యూమన్ రైట్స్ ఫోరం కర్నాటక ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. మెడ, నడుము: మోకాళ్లనొప్పి, సయాటిక, ఆర్థరైటిస్. తలనొప్పి తదితర వ్యాధులకు దాదాపు 200 మందికి పురాతన మైన దర్మకళా చికిత్సతో పాటు విటిటియన్, ఆక్యుపంక్చర, ప్రెజర్ చికిత్సా పద్ధతులతో డాక్టర్ సాధిక్ బాషా వైద్యం చేశారు. పలు రోగాలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు. తమ చికిత్సా కేంద్రంలో 21 రకాల చికిత్సా పద్ధతుంతో వైద్యం చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో వైద్యులు సుభాన్విష, ముసది బాము సానియాబేగం. న్యాయవాది శ్రీనివాసులు, ఆరివి శేషయ్య, ఆదరన స్వచ్చంద సేవా సంస్థ బైసాని అధ్యక్షుడు సత్యనారాయణ, మనప్రజా సేవాసమితి అధ్యక్షుడు. యూబ్బాన్, ఆర్టిసి బాబా ఆర్నాల్ టీమ్ వ్యవస్థాపకుడు వ్యామతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోస్టరు ఆవిష్కరణ

జమ్మలమడుగు, నవంబరు 9, ప్రభాతవార్త:

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఆదివారం వైఎస్ఆర్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి వైసీపీ ప్రజా ఉద్యమం పోస్టరు ఆవిష్కరించారు. పార్టీ అధ్యక్షులు వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 12వ తేదీ బుధవారం మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఎమ్మెల్సీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో గిరిధర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

